పత్రికాప్రకటనః రాజమహేంద్రవరం, జూలై 16, 2019

ప్రభుత్వం నిర్ణయించిన రేట్లుకు ఇసుక అమ్మకాలు జరగాలి

మీసమస్యలు నా దృష్టికి తీసుకురావాలిః జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి

మంగళవారంనాడు జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి సబ్ కలెక్టర్ ఇన్‌చార్జీ, మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీతో కలసి రాజమహేంద్రవరం కోటిలింగాలరేవు వద్ద ఇసుకర్యాంపును మరియు ధవళేశ్వరం గాయత్రి ఇసుకర్యాంపులను పరిశీలించారు. ఇసుకర్యాంపుల అసోసియేషన్ ప్రతినిధులు కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వారికి పలుసమస్యలు తెలియచేసుకోవాలని కాకినాడ వెళ్లిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇసుకర్యాంపులను పరిశీలించి ఇసుక అమ్మకాలలో సమస్యలను అడిగితెలుసుకున్నారు. అసోసియేషన్ ప్రతినిధులు యూనిట్ కేపాసిటి గల చిన్నవాహానాలను కూడా అనుమతించాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా ట్రాన్స్ పోర్టు విషయమై పోలీసుల నిబంధనలను కొన్ని సమయాలలో సడలించాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సోసైటీలు జీవనాధారానికి ఇబ్బందులులేకుండా వెంటనే ర్యాంపులు తెరవడం జరిగిందని ప్రభుత్వం నిర్ణయించిన యూనిట్ రేటు రూ 2700లకు అమ్మకాలు జరపాలని ఎక్కువరేటుకు అమ్ముతున్నట్లుగా పిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కామన్ పబ్లిక్‌ను గాయత్రి ర్యాంపులకుతరలించాలని మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీకి, సోసైటీ ప్రతినిధులకు సూచించారు. మాజీ కార్పొరేటర్ N వెంకటరమణ, సోసైటీ ప్రతినిధులు గంట్ల అప్పారావు తదితరులు కలెక్టర్ వెంట వున్నారు.

..... సహాయ సంచాలకులు, రాష్ట్ర సమాచార కేంద్రం,రాజమహేంద్రవరం వారిచే జారీచేయడమైనది....